**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.16-06-2026న మంగళవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/8- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.92, తేది.01-05-2026 నందు మునిసిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ వారు తెలియజేయునదేమనగా, ప్రభుత్వ G.O.Ms.No.56, MA&UD (J1) శాఖ, తేదీ 05.02.2011 ద్వారా, 1968 జూలై 30న జారీ చేసిన G.O.Ms.No.686 లోని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ (రెవెన్యూ మరియు ఖర్చుల నియంత్రణ) నియమాలలో కొన్ని సవరణలు చేయుచూ, స్థానిక సంస్థలకు మంచి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంది. అయితే, G.O.Ms.No.56 ప్రకారం అద్దె నిర్ధారణపై అనేక మునిసిపాలిటీలలో కోర్టు కేసులు నమోదు అయినందున, ఇప్పటి వరకు 18 స్థానిక సంస్థలలో 584 మంది షాపు రూముల లీజుదారులు కోర్టులలో కేసులు వేసి, మొత్తం రూ.943.47 లక్షలు వసూలు చేయాల్సి ఉంది.

అందుపై, ఇతర రాష్ట్రాల్లో Immovable Properties (అచంచల ఆస్తుల) లీజు పునరుద్ధరణ విధానాన్ని పరిశీలించినప్పుడు, ఎక్కువ రాష్ట్రాలు ప్రతి సంవత్సరం 5% అద్దె పెంపుదల అమలులో ఉన్నది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మూడు సంవత్సరాలకు 33 1/3% పెంపు అమలులో ఉంది. అందువల్ల, అద్దె చెల్లింపులలో డిఫాల్ట్ తగ్గించడానికి మరియు కోర్టు కేసులను నివారించడానికి ప్రస్తుత విధానాన్ని సవరించాల్సిన అవసరం ఉన్నందున, కమిషనరు మరియు డైరెక్టర్, మునిసిపల్ పరిపాలన వారు 1968 నియమాలలోని రూల్ 12(1)(h)(2) మరియు (4)లను సవరించడానికి నిర్ణయించింది. తదనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టం, 1965 (ఆంధ్రప్రదేశ్ చట్టం నెం.6/1965)లోని సెక్షన్ 326 ప్రకారం కల్పించిన అధికారాల ఆధారంగా, ఈ క్రింది సవరణలను జారీ చేయడమైనది.

**I. రూల్ 12 లోని సబ్-రూల్ (1)(h)(2) స్థానంలో క్రింది విధంగా మార్చబడినది:**

అప్ సెట్ ధర (Non-Refundable deposit / Goodwill):

అప్ సెట్ ధర (Non-Refundable deposit / Goodwill) మొదటి సారి లేదా తరువాతి వేలం సమయంలో Immovable Properties (అచంచల ఆస్తుల) లీజు అప్ సెట్ ధరను మునిసిపల్ కౌన్సిల్/కార్పొరేషన్ క్రింది విధంగా నిర్ణయించవలెను:

(a) ఆస్తి ప్రస్తుత మార్కెట్ విలువలో 10% వార్షిక అద్దెగా (భూమి మరియు భవనం విలువల ఆధారంగా),

లేదా

(b) సమీప ప్రాంతాలలో ఉన్న ఆస్తుల ప్రస్తుత అద్దె — వీటిలో ఏది ఎక్కువైతే అది మొదటిసారి ఆక్షన్ పిలిచినపుడు

(c) తరువాతి వేలంలో, (a) లేదా (b) లేదా గత అద్దెపై 7% పెంపు — వీటిలో ఏది ఎక్కువైతే అది

(d) మొదటి అంతస్తు షాపులకు గ్రౌండ్ ఫ్లోర్ అద్దె కన్నా 20% తక్కువ, పై అంతస్తులకు 30% తక్కువగా నిర్ణయించాలి

(e) లీజు కాలంలో ప్రతి సంవత్సరం 7% చొప్పున అద్దె పెంచాలి.

**II. రూల్ 12 లోని సబ్-రూల్ (1)(h)(4) స్థానంలో క్రింది విధంగా మార్చబడుతుంది:**
**లీజు పునరుద్ధరణ:**

మునిసిపల్ కౌన్సిల్/కార్పొరేషన్ లీజును ఒకేసారి 3 సంవత్సరాల పాటు పునరుద్ధరించవచ్చు. ప్రభుత్వం అనుమతితో గరిష్ఠంగా 25 సంవత్సరాల వరకు, పబ్లిక్ వేలం లేకుండా పునరుద్ధరించవచ్చు, అయితే లీజ్ దారుడు ప్రతి సంవత్సరం 7% అద్దె పెంపుతో అంగీకరించాలి మరియు ప్రస్తుత లీజుల ఒప్పంద కాలం పూర్తి అయిన తదుపరి 7% పెంపు అమలు చేయబడుతుంది.

కావున, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు వారు జారీ చేసిన G.O.Ms.No.92, తేది.01-05-2026ను రికార్డు చేయుటకును మరియు అమలుచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N1-110062/2026 – E.No.128735)

సెక్రటరీ, 16/6/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 16-06-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.16-06-2026 ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ. 16/6/26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.16-06-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము</u>**

| | |
|---|---|
| 1 / 8 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

సెక్రటరీ, 16/6/26
విజయవాడ నగరపాలక సంస్థ.